सत्यमेव जयते

భారత ప్రభుత్వం

మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ

# నిష్ఠ

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల సమగ్రాభివృద్ధి కై జాతీయస్థాయి కార్యక్రమం

# బోధనాభ్యసన ప్రక్రియలు - లింగదృక్పథాలు - ఔచిత్యం

## (Relevance of Gender dimensions in Teaching Learning Process)

విద్య మా హక్కు

సమగ్ర శిక్షా

అందరూ చదవాలి-అందరూ ఎదగాలి

సమగ్రశిక్షా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**2020**

# బోధనాభ్యసన ప్రక్రియలు - లింగదృక్పథాలు - ఔచిత్యం

## (Relevance of Gender dimensions in Teaching Learning Process)

వైవిధ్యతను గుర్తిస్తూ (Recognising Diversity)




తరగతి గది అనేది బహుళ వర్గాలు, బహుళకులాలు, బహుళ మతాలు, వైకల్యం, లింగభేదాలు గల విద్యార్థుల కూడలి. తరగతి గదిలో విద్యార్థులు/అభ్యాసకులు విభిన్న జాతులు, విభిన్న సంస్కృతులు, వివిధ భాషానేపథ్యాలు, దృక్పథాలు, ప్రత్యేక అవసరాలు మరియు విభిన్న సామాజిక నేపథ్యాలు, ఆర్థిక నేపథ్యాలు కలిగి ఉంటారని ఉపాధ్యాయులు ప్రాథమికంగా అర్థం చేసుకోవాలి. పై వర్గాలన్నింటిలో వివిధ స్థాయిలలో 'లింగభావన' తప్పనిసరిగా ఉంటుంది.

తనదైన పూర్వజ్ఞానంతో ప్రతి విద్యార్థి తరగతిగదిలోకి ప్రవేశిస్తాడు. విభిన్న సామాజిక–ఆర్థిక నేపథ్యాలు, విభిన్న దృక్పథాలతో విద్యార్థులు తమ మాతృభాష/తమ ఇంటిభాష మరియు తమ జాతి సంస్కృతి సంప్రదాయాలు నిర్మించిన జ్ఞానంతో పాఠశాలకు వస్తారు. విలువలు సాధారణంగా ఇంటి నుండి సమాజ పరిసరాల నుండి పెంపొందుతాయి.

**మూలం(సోర్స్)** సమ్మిళిత/సహిత తరగతుల గురించిన నివేదిక, సామాజిక చేరిక ఎక్స్‌క్లూజన్, వైవిధ్యం గురించిన నివేదిక విధానాలు మరియు ఆచరణ (perspectives, polilies and practices care) దృష్టికోణం, (Dekshah socity and limited Dekshah publications, New Delhi - 2010.

**అభ్యసన ఫలితాలు**

- ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న లింగ పక్షపాత వైఖరులు, ప్రవర్తనను గుర్తించుట.
- వివిధ సబ్జెక్టుల భావనలు, ఇతివృత్తాల్లో లింగసున్నితమైన (జెండర్ సెన్సిటివ్) బోధనాభ్యసన ప్రక్రియలను అభివృద్ధి చేయుట.

## మాడ్యూల్ గురించి సంక్షిప్తపరిచయం

ఈమాడ్యూల్ లింగ వివక్షత (Gender discrimination) పక్షపాత వైఖరులు మరియు బోధనాభ్యసన ప్రక్రియల గురించి ఒక దృక్పథాన్ని నిర్మిస్తుంది. వివిధ సబ్జెక్టులలో లింగ భావనను గురించిన దృష్టికోణాలను అర్థం చేసుకోవడానికి, అంతఃదృష్టిని ఏర్పరచుకోవడానికి తోడ్పడుతుంది.

ఉపాధ్యాయులకు లింగానికి (Gender) సంబంధించిన సమస్యలపై సున్నితత్వం/సునిశితత్వం (సెన్సిటివిటీ) మరియు అవగాహనను సుస్థిరం చేయడానికి/మెరుగుపరచడానికి సహాయపడుతుంది. లింగ వివక్షతలేని కొన్ని పద్ధతులను అభివృద్ధి చేయడంలో, బోధనాభ్యసన విధానాలు ఔచిత్యవంతంగా ఆచరించడంలో ఉపాధ్యాయులకు ఆచరణాత్మక మార్గదర్శకాలను అందిస్తుంది.

ఈ మాడ్యూల్‌లో రూపకల్పన చేసిన కృత్యాలు తరగతి గదిలో స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించే లక్ష్యంతో ఉన్నాయి. ఈ కరదీపిక ఉపాధ్యాయుల పాత్రను సౌకర్యకర్తగా (facilitator) పునర్నిర్వచించింది. ఉపాధ్యాయులు వారి సానుకూల వైఖరి మరియు బోధనా ప్రక్రియద్వారా సాంఘికీకరణ ప్రక్రియల ద్వారా పొందిన లింగ భావన గురించి నెలకొన్న అపోహలను మరియు మూస ధోరణులను (sterio type) వదిలి పెట్టడంలో సహాయపడుతుంది.

## అభ్యసన ఫలితాలు

- బాలికావిద్య మరియు వారి సాధికారతను పెంచడంలో పాఠ్యాంశాలు మరియు పాఠ్యపుస్తకాల పాత్రను అవగాహన చేసుకొనుట.
- వివిధ రంగాలలో గణనీయమైన విజయాలు సాధించి విజేతలుగా నిల్చిన మహిళలను గుర్తించడం, వారి సేవలను, కృషిని ఆయారంగాల్లో ఉదాహరణలతో చూపడం, సహకారాన్ని గుర్తించుట
- లింగవివక్షత/దృక్పథానికి సంబంధించి ప్రస్తుతం నెలకొన్న మూసవైఖరులు పక్షపాతాలను ప్రశ్నించుట, విమర్శనాత్మంగా పరిశీలించడం.
- వివిధ రకాలైన వివక్షతలు వాటి స్వభావం మరియు మూలాలను అర్థం చేసుకొనుట.
- రాజకీయ, సామాజిక, సాంస్కృతిక మరియు పర్యావరణ ప్రక్రియలలో మహిళల భాగస్వామ్యం మరియు మద్దతిచ్చిన తీరు/సహకరించిన తీరును గుర్తించి అభినందించుట.

## అభ్యసన లక్ష్యాలు సాధించడానికి బోధనాభ్యసన ప్రక్రియలు

**(Pedogogies for Achieving Learning Outcomes)**

సామాజిక నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ. దీనిలో వ్యక్తి మరియు సామాజిక ప్రక్రియలు కీలక పాత్ర పోషిస్తాయి. సాంఘికీకరణ విద్య వంటి సామాజిక ప్రక్రియలు కూడ సామాజిక నిర్మాణానికి సహాయపడతాయి. అటువంటి సామాజిక నిర్మాణానికి లింగం ఒక ఉదాహరణ. లింగం అనేది పురుషులు, మహిళలు మరియు తృతీయ లింగానికి (Transgender) మధ్య జీవసంబంధమైన వ్యత్యాసాన్ని సూచిస్తుంది.

అయితే లింగం స్త్రీలు, పురుషులు మరియు లింగ మార్పిడి మధ్య సామాజికంగా నిర్ణయించి మరియు సాంస్కృతికంగా నిర్దిష్టంగా ఉన్న వ్యత్యాసాన్ని సూచిస్తుంది. లింగ సంబంధాలు మరియు విధులు క్రియాశీలకమైనవి. సామాజిక సంబంధాలు మరియు పరస్పర చర్యల యొక్క చరిత్ర ద్వారా రూపొందించ బడినవి. అవి సమయం ప్రదేశం వ్యక్తుల మధ్య మారవచ్చు. ఇతర కారణాలు అనగా పోటీ, వర్గం, మతం, జాతి, వైకల్యం ద్వారా కూడా ఇవి ప్రభావితమవుతాయి.

పురుషులు, మహిళలు, లింగమార్పిడి/తృతీయ ప్రకృతి వ్యక్తులుగా మనం ఎలా ప్రవర్తిస్తామో మన లింగ గుర్తింపులు నిర్ణయిస్తాయి. ఈ లింగ పాత్రలు సరైనవా కావా? అనే వాదన మొదలవుతుంది. లింగ నిర్ధారణ ద్వారా భిన్నంగా వ్యవహరిస్తున్నాం అనే వాస్తవం మనం ప్రకృతిలో భిన్నంగా ఉన్నందున సమానత్వాన్ని చేరుకోకుండా నిరోధిస్తుందా? లేదా? అనే విషయంలో మనం ఎలా భావింపబడుతున్నాం అని గ్రహించాలి.

## కృత్యం

పట్టికలో ఇచ్చిన లక్షణాలను స్త్రీ, పురుష విభాగాలలో సమన్వయపరచండి.

| లక్షణాలు | స్త్రీలు | పురుషులు |
|---|---|---|
| ఆధారపడేవారు | | |
| శక్తివంతమైనవారు | | |
| సమర్థవంతమైనవారు | | |
| భావోద్వేగం కలిగి ఉన్నవారు | | |
| నిర్ణేతలు | | |
| ఇంటిపని పర్యవేక్షణ చేసేవారు | | |
| నాయకులు | | |
| ధైర్యవంతులు | | |
| ఆధిపత్యం కలిగి ఉన్నవారు | | |
| పిరికితనం కలిగినవారు | | |
| పుకార్లు పుట్టించువారు | | |

పై జాబితా సంపూర్ణం/సమగ్రం కాదు. మీరు మరిన్ని ఉదాహరణలు జోడించవచ్చు. ఈ కృత్యం స్త్రీ, పురుషులలో ఉన్న మూస లక్షణాలను గుర్తించడానికి సహాయపడుతుంది.

## కృత్యం

ముద్రణా మాధ్యమాలు, సామాజిక ప్రసార మాధ్యమాలలో పురుషులు, మరియు స్త్రీ పాత్రలను చిత్రీకరించిన, వర్ణించిన తీరుతెన్నులను, విధానాలను విశ్లేషించండి. వ్యాపార ప్రకటనల్లో మహిళలు మరియు

పురుషులు చేసే కృత్యాలను గుర్తించండి. కొన్ని సినిమా/టీవి/పత్రికా ప్రకటనలు సేకరించాలి. వివిధ ఉత్పత్తుల యజమానులు ప్రోత్సహిస్తున్న ఉత్పత్తుల జాబితాను రూపొందించండి. ప్రసార మాధ్యమాల చిత్రణలో పురుషులు, స్త్రీలు ఏ ఉద్యోగాలు చేస్తున్నారు. వారిలో ఉన్న మూస లక్షణాలను మీడియాలో నొక్కి చెబుతున్న విధంగా వీటికి సంబంధించిన మీడియా చిత్రణ గురించి కూడ చర్చించవచ్చు.

## ఉపాధ్యాయుని పాత్ర (Role of the Teacher)

సాంఘికీకరణ ఫలితంగా లింగ పక్షపాత వైఖరిని ఉపాధ్యాయుడు అధికారికంగా మరియు అనధికారికంగా ప్రోత్సహిస్తాడు. ఉపాధ్యాయులందరూ తరగతిలోనే ప్రవేశించిన వెంటనే తమ సొంత పక్షపాతాలు/వివక్షతలను వదిలి వేయాలి. బాలికలు, మరియు లింగ వివక్షతకు గురియైన వారు షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తరగతుల విద్యార్థుల వంటి అట్టడుగు సమూహాల నుండి పాఠ్యపుస్తకాల ఇతి వృత్తాలలోను తరగతి గది ప్రక్రియలలోను పక్షపాతం/మూస పద్ధతి ద్వారా నిరాదరణకు గురియైన వారు నిష్క్రియాత్మక పాత్రలలో మహిళల ప్రాతనిథ్యం మరియు ప్రగతిశీల పాత్రలో పురుషుల కారణంగా వారు సొంత అభ్యసన వాతావరణానికి తరచుగా దూరమవుతారు. బాధ్యతలకు ఎంపిక చేయడం, పంపిణీ చేయడం అమర్యాద కరమైన మాటలతో అవమానించడం (derogatory language) మొదలైన విషయాలలో ఉపాధ్యాయులు వివక్ష పూరిత వైఖరి చూపించే అవకాశం ఉంది. ఇటువంటి వైఖరి ఆత్మగౌరవాన్ని తగ్గిస్తుంది. పరాయికరణ భావనను సృష్టిస్తుంది. ఇది తరగతి గదులలో అభ్యాసకుల అభ్యసన స్థాయిని ప్రభావితం చేస్తుంది. ఇక్కడ గురువు అర్థవంతమైన పాత్రను పోషించాలి. అభ్యాసకులు/శిక్షణార్థులందరూ కలిసి పాల్గొనేలా ఉపాధ్యాయుడు బోధనాభ్యసన వాతావరణం కల్పించాలి. అభ్యాసకుల నేపథ్యం నుండి అభ్యసన పరిస్థితులను అంచనా వేయవచ్చు. బాలికలు కూడ అభ్యసన ప్రక్రియలో చురుకుగా పాల్గొనగలరని నిర్ధారించుకోవడం చాల ముఖ్యం. ఉపాధ్యాయుడు మొదట పాఠశాల కార్యకలాపాలన్నింటిలో లింగభేదాలు గుర్తించి తదనుగుణంగా తరగతిగదిలో మరియు తరగతిగది బయట కృత్యాలను రూపొందించి అమలు చేయాలి. ఈ ప్రయత్నం తరగతిగదిలో బాలికలతో సహా విద్యార్థులందరూ తమ అనుభవాలను, ప్రశ్నలను పంచుకోగలిగే వాతావరణాన్ని సృష్టించే అవకాశం ఉంది. ఉన్న పక్షపాతాలకు, మూస ధోరణులకు, వాదాలకు పరిష్కారాలను రూపొందించాలి.

ఉపాధ్యాయులకు పాఠశాలలో బోధించే విషయాల అవగాహన, బోధనా విధానాల మీద అవగాహన మరియు తగిన వ్యాఖ్యానంతో కూడిన విద్యా ప్రణాళిక ఉపాధ్యాయులకు ఉంటుంది. ఏదిఏమైనా దాగిన విద్యాప్రణాళిక/అంతర్గత విద్యా ప్రణాళిక (hidden curriculum) పాఠశాల వ్యవస్థలలో అనధికారంగా బోధించే అంశంగా ఉంటుంది. పాఠశాల ప్రక్రియలో విద్యార్థులు తనతోటి వారితో వ్యవహరించే ప్రవర్తనలు, దృక్పథాలు, వైఖరులు ఉన్నాయి. విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న పాఠ్యాంశాల భావనలు అధికారికంగా అధ్యయనంలో భాగం కావచ్చు. కాకపోవచ్చు. ఉదాహరణకు తోటివారు, ఉపాధ్యాయులు లేదా ఇతర పెద్దలతో ఉన్న విద్యార్థుల వర్గం, జాతి, మతం, అభ్యాసనం ఆధారంగా వేర్వేరు వ్యక్తులను వారు అర్థం చేసుకుంటారు. ఇది తరగతి గదిలోపల అనుకోని రీతిలో జరుగుతుంది. విద్యార్థులు దీనిని ఆమోద యోగ్యమైన

లేదా ఆమోదయోగ్యం కానిదిగా భావిస్తారు. ఇటువంటి ఆలోచనలు మరియు ప్రవర్తనలు సాధారణంగా అధికారిక విధానాలలో ఉండవు. అవి మారాల్సిన అవసరం లేదని కూడ తాత్కాలికంగా భావిస్తారు.

అంతర్గత విద్యాప్రణాళిక (hidden curriculum) లో లింగభావన అనేది మూలభావన అవుతుంది. తరగతిగది మరియు పాఠశాలలోపల భౌతిక స్థలాలను లింగప్రాతిపదికన విభజించడం, బాలురు మరియు బాలికలకు వేర్వేరు పనులను కేటాయించడం వంటివి నిత్యం జరుగుతూ ఉంటాయి. ఆచారాలు, లింగంతో సహా సంస్థాగత ఏర్పాట్ల ద్వారా ఇది విధి విధానాలుగా మారుతున్నది. రోజువారీ పాఠశాల కృత్యాలు, బహుమతులు (rewards) శిక్షలు (punishments) బాల బాలికల పట్ల అనుసరించే క్రమశిక్షణ వ్యూహాలు, ఉపాధ్యాయులు ముద్రలువేయడం, ఉపాధ్యాయ-విద్యార్థి మరియు విద్యార్థి-విద్యార్థి మధ్య పరస్పర చర్యలుగా ఉంటున్నాయి. పాఠశాలలో బాలురు, బాలికలు ఉపయోగించే ఆట స్థలాల సరిహద్దులు మరియు వారికి అందించే అధికారిక ఆటలు కూడ విభిన్నమైనవిగా ఉంటాయి.

“పాఠశాల కార్యక్రమాలలో ముఖ్య అతిధులకు పుష్పగుచ్ఛాలు ఇవ్వడానికి బాలికలు, మహిళా ఉద్యోగినులను మాత్రమే ఎందుకు ఎంపిక చేస్తారు? మీకు ఈ విషయం ఆశ్చర్యం కలిగించిందా? ఎప్పుడైనా ఈ విషయం గురించి ఆలోచించారా?

## వివిధ సబ్జెక్టులలో లింగభావన సమ్మిళిత పర్చడం/అనుసంధానించడం

లింగభావన అన్ని విషయాలకు సంబంధించినది మరియు జ్ఞాన నిర్మాణానికి ఆధారమైనదని మనందరికీ తెలుసు. వివిధ సబ్జెక్టులలో బాలికలు, మహిళల పాత్ర మసక బారడం/తక్కువ ప్రాతినిథ్యం కల్పించడం అనే సమస్యను పరిష్కరించాల్సిన అవసరముంది. ప్రతి సబ్జెక్టులోను భావనల కొరకు ఉపయోగించిన భాషామాధ్యమం వల్ల లింగ అసమానతలు సహజంగానే అనిపిస్తుంటాయి. దీనిని విమర్శనాత్మకంగా సమీక్షించి అసమానతలను పరిష్కరించడానికి ఇందుకు సంబంధించిన జ్ఞానాన్ని పునర్నిర్మించడం అత్యవసరం.

## భాషల బోధనలో లింగభావనలను మిళితం చేయడం/అనుసంధానించడం

సబ్జెక్టులన్నింటా భాష ఉంటుంది. ఇది జ్ఞాన నిర్మాణానికి ప్రాథమికమైనది. ఇది లింగ సంబంధాలను విస్తృతంగా ప్రభావితం చేస్తుంది. అందువల్ల భాషాప్రయోగాల విషయంలో స్వల్ప వ్యత్యాసాల పట్ల పిల్లలను కూడా అప్రమత్తం చేయాలి. జాగ్రత్త పరచాలి. చైతన్య పరచాలి. ఇది ఇప్పటికీ మనలో నెలకొన్న వాటిని తొలగించకుండా, దానిపట్ల మన వైఖరిని కూడ రూపొందిస్తుంది. అందువల్ల భాషని భిన్నంగా ఉపయోగించడం ద్వారా వాస్తవ పరిస్థితులను, సన్నివేశాలను మార్పుచేసుకోవాల్సిన అవసరం ఉంది.

విద్యార్థులలో జ్ఞాన నిర్మాణాన్ని కలిగించడానికి దృశ్యసామగ్రి చిత్రాలు వంటివి కీలకపాత్ర పోషిస్తాయి. కాబట్టి వీటిమీద వెంటనే దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. అందువల్ల లింగవివక్షత లేని లింగ సంబంధిత భాషను ప్రోత్సహించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారు. మనం ఉపయోగించే భాషను జాగ్రత్తగా విశ్లేషిస్తే పదాలు మరియు వ్యక్తీకరణాలు వంటి అంశాలు లింగమూస పద్ధతులను శాశ్వతం చేస్తాయని అర్థమవుతుంది. అందువల్ల తరగతి గదిలో లింగ తటస్థ భాషను (Gender neutral language)

ఉపయోగించాల్సిన అవసరం ఉంది. 'మనిషి/మానవుడు అనే పదాన్ని ఉదాహరణగా తీసుకుందాం Man అనేది సాధారణ పదం కాదు. మనిషి వంటి పదాలకు ప్రత్యామ్నాయాల గురించి మనం ఆలోచించాలి.

మన వాడుకభాష లింగ తటస్థంగా (Gender neutral) మరియు లింగ సహితంగా (Gender inclusire)గా ఉండాలి. సాధారణ వ్యక్తి పురుష నామవాచకాలు (ఉదా : మనిషి, పోలీస్) మరియు పురుష సర్వనామాలు (ఉదా : అతన్ని, అతను) ప్రజల్ని సూచించేందుకు ఉపయోగించే పదాలు, సర్వనామ ఎంపికలో పాట లింగ తటస్థపదాల వినియోగంలో మనం సునిశితత్వంగా (Sensitive) ఉండాలి. ఈ విధంగా మనం లింగ తటస్థీకరణం సాధించగలం. Female Doctor, Female Teacher వంటి ప్రత్యేక గుర్తింపు సూచించే పదాలు, అలాగే Chairman, Spokesman వంటి పురుషులకు మాత్రమే ప్రత్యేక గుర్తింపునిచ్చే పదాల వినియోగాన్ని మార్చుకోవాలి. ఇటీవలి కాలంలో Mr/Mrs. మరియు Mr. మరియు Ms. అని మార్పు చెందాయి. కింద కొన్ని పదాలు ఉన్నాయి. వాటి లింగ తటస్థ రూపాలు రాయండి.

**కృత్యం**

స్టీ వార్డెస్ (Stewardess) : ..............................................................

పోలీస్ మెన్ (Policeman) : ..............................................................

పోస్ట్‌మెన్ (Mailman) : ..............................................................

చెర్మన్ (Chairman) : ..............................................................

స్పోట్స్‌మెన్ (Spokesman : ..............................................................

యాంకర్ మేన్ (Anchor man) : ..............................................................

కవయిత్రి (Poetess) : ..............................................................

నటి (Actress) : ..............................................................

పురుషుడు మానవజాతి
(Man, Mankind) : ..............................................................

భార్య లేక భర్త (Wife or Husband) : ..............................................................

(Manpower) : ..............................................................

మదరింగ్ (Mothering) : ..............................................................

ఫోర్‌మ్యాన్ (Foreman) : ..............................................................

సేక్స్‌మెన్‌షిప్ (Salesmanship) : ..............................................................

గృహిణి (Housewife) : ..............................................................

## చర్చ

అనేక సందర్భాలలో ఉపాధ్యాయ ఉపాధ్యాయినుల భాషాశైలి 'పురుషత్వం' మరియు 'స్త్రీత్వం' యొక్క వ్యక్తిగత గుర్తింపునకు సంబంధించి ఉంటుంది. ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు మాట్లాడే భాష అమ్మాయిలు, అబ్బాయిలు మధ్య లింగ భేదాల హద్దులను నిశ్చయించేలా ఉంటోంది. కింద ఇవ్వబడిన సందర్భం సాధారణ భారతీయ సమాజం నుండి తీసుకోబడింది. లింగ సున్నితత్వం దృక్పథాలలో ఇవి ఎందుకు అసమానంగా ఉన్నాయో చర్చించుకుందాం.

## సందర్భం

ఒక కుటుంబంలోని కవల సోదర సోదరీమణులు 10 వ తరగతి బోర్డ్ పరీక్షలో ఒకే రకమైన అర్హత గల మార్కులు సాధించారు. వారు ఇప్పుడు 11వ తరగతి భౌతికశాస్త్ర అధ్యాపకురాలి వద్ద కూర్చుని 11 వ తరగతిలో కోర్సుల ఎంపిక గురించి మాట్లాడుకుంటున్నారు.

**సోదరి** : మేడమ్ మీకు తెలుసుకదా! నాకు భౌతికశాస్త్రమంటే ఎంత ఇష్టమో!

**సోదరుడు** : అవును మేడమ్! రమ్య ఇంటివద్ద చిన్న చిన్న ప్రయోగాలు చేస్తుంటుంది. బల్బ్ ఫ్యూజుపోతే తనే వేస్తుంది. తనకు భౌతిక శాస్త్రమే ఇవ్వండి.

**అధ్యాపకురాలు** : కిరణ్ ! నీవు ఏం చదువుతావు? 10వ తరగతి పాసైతే వొకేషనల్ చదువుతావా? అదికూడ ఫ్యాషన్ & డిజైనింగ్ చదువుతావా? నీవు భౌతికశాస్త్రం చదువు. రమ్యకు ఫ్యాషన్ డిజైనిగ్ ఇద్దాం. ఆ సబ్జెక్ట్ అయితే బట్టిపట్టి ఉత్తీర్ణులు కావచ్చు. అమ్మాయిలు బాగా బట్టీ పడతారు.

**(రమ్య) (కిరణ్)**

**సోదరి, సోదరుడు:** మేడమ్ ! మీరు స్త్రీ, అయిఉండి కూడ అది కూడ ఫిజిక్స్‌టీచర్, మీరే ...

**అధ్యాపకురాలు** : ఏదో అలాచేసేశాను. మేడం క్యూరీకాలేక పోయానుకదా !

NCERT పాఠ్యపుస్తకం (మారిగోల్డ్ క్లాస్) నుంచి ఉదాహరణ.

## ఉదాహరణ -1

ఉదాహరణకు 'నింగ్థో ఎవరు'? అనే అధ్యాయంలో ముగ్గురు కుమారులు మరియు ఒక కుమార్తెను కలిగి ఉన్న మణిపూర్ రాజు మరియు రాణి గురించిన కథ. ఈ కథలో ముగ్గురు కుమారులు ఉన్నప్పటికీ వారు తమ కుమార్తెను తరువాత వారసునిగా ఎన్నుకుంటారు. తద్వారా పెద్దకొడుకును తదుపరి రాజుగా ప్రకటించే పాతకాలపు ఆచారాన్ని ధిక్కరిస్తారు.

### చర్చనీయాంశాలు

- బాలికల స్థితిని ప్రభావితం చేసే సమాజంలో ప్రబలంగా ఉన్న ఇతర పితృస్వామ్య నిబంధనలేమిటి?
- మంచి పరిపాలకుడు అనిపేరు తెచ్చుకోవటానికి భౌతిక లక్షణాలు సరిపోతాయా?
- అధికారం మరియు అధికారం యొక్క పదవులను స్వీకరించడంలో బాలికలు/మహిళలు పురుషుల కంటే తక్కువ సామర్థ్యం కలిగి ఉన్నారా?
- శక్తివంతమైన నిర్ణయాత్మక పాత్రలలో ఉన్న స్థానిక మహిళల ఉదాహరణలను పరిచయం చేయండి.

### ఉదాహరణ - 2

మేరిగోల్డ్ (క్లాస్ 5 పేజీ 165) మాట్లాడదాం (let us talk)

### కింది భాగాన్ని జాగ్రత్తగా చదవండి

ఒకరోజు గాయత్రి జామకాయను కోసి ఇంటికి తెస్తుంది. ఆమె అమ్మమ్మ సోదరుడు వినయ్‌కు పెద్ద ముక్కను తినుటకు ఇస్తుంది. ఎందుకంటే అతను అబ్బాయి. గాయత్రి తన ముక్కను తీసుకోలేదు. ఆమె ఇద్దరిలో పెద్దది. మరియు జామకాయను తెచ్చింది. ఆమె తనవాటాపై తనకు ఎక్కువ హక్కు ఉందని నొక్కి చెప్పింది. ఆమె తండ్రి జామ కాయను సమానమైన ముక్కలను చేసి పంచుతాడు.

### కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి

1. జామకాయ ఇంటికి ఎవరు తీసుకొచ్చారు?
2. గాయత్రి అమ్మమ్మ వినయ్‌కు పెద్దముక్కను ఎందుకు ఇచ్చింది?
3. పెద్ద ముక్క ఎవరికి లభించిందని మీరు అనుకుంటున్నారు?

### చర్చనీయాంశాలు

- వనరులు మరియు స్థలాలను పంచుకోవడంలో (శారీరక చైతన్యం, సమయం లేదా మరేదైనా) మీ కుటుంబంలో అబ్బాయి, అమ్మాయి గురించి ఏదైనా వివక్షతను మీరు గమనించారా?
- సమాజంలోని మగవారు మూస పద్ధతులను వ్యతిరేకించడంలో చురుకుగా పాల్గొనడం ముఖ్యమా?

### సాంఘికశాస్త్ర బోధనలో లింగభావనను మిళితం చేయడం

పాఠశాలవిద్యలో సాంఘికశాస్త్రం ఎలిమెంటరీ దశ నుండి విద్యా ప్రణాళికలో ఒక ముఖ్యమైన అంతర్భాగంగా ఉంది. ఇది కుటుంబాలు, సంఘాలు సంస్కృతి సంస్థలను ప్రభావితం చేసే వ్యక్తిగత మరియు సామూహిక మానవ ప్రవర్తనను అన్వేషించడానికి ప్రయత్నిస్తుంది. ఆలోచనలు, నియమాలు మరియు విలువలు గురించి అన్వేషించడానికి ఆకళింపు చేసుకోవడానికి తోడ్పడుతుంది. సాంఘిక శాస్త్రాల ప్రాథమిక లక్ష్యం

ఏమిటంటే (ఎ) విద్యార్థులకు లింగం, మతం, ప్రాంతం తరగతి మరియు వైకల్య పరంగా వైవిధ్యాన్ని గుర్తించి గౌరవించుట (బి) అందరినీ సమానంగా చూడటానికి వీలుకల్పించే పరిస్థితులు ప్రజాస్వామ్యం వంటి సమస్యలపై మరియు నిరంకుశత్వం, అధికారం మరియు పాలన కులం, జాతి మరియు తెగ, లింగ మరియు పితృస్వామ్యం సాధారణీకరణలు మరియు పక్షపాతం మొదలైనటువంటి వాటిపై అవగాహన కల్పించుట (ఇ) సామాజిక, రాజకీయ, ఆర్థిక సంస్థలు/సమస్యలు మరియు మహిళల స్థితిని ప్రభావితం చేసే అసమానతల వివిధ కోణాలను విమర్శనాత్మకంగా పరిశీలించుట (డి) తాము గ్రహించిన వివిధ ఆలోచనలు, సంస్థలు మరియు ప్రవర్తనల గురించి ప్రశ్నించుట మరియు పరిశీలించుట.

జాతీయోద్యమంలో పనిచేసిన మహిళల గురించి కాని, చాల పోరాటాల్లో మహిళల గురించి గాని "జోడించి కదిలించు విధానం" పద్ధతిలో సేకరించిన వివరాలు, మహిళల స్థితిని గురించి చెప్పడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. దీనికి కారణం మన వాచకాలలోని పాఠ్యాంశాల కథనం, సామాజిక ఆర్థిక మరియు రాజకీయ ప్రక్రియల్లో మహిళల భాగస్వామ్యాన్ని తక్కువగా చేసి పురుషుల పాత్రకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది. సాంఘిక శాస్త్రాల్లోని పాఠ్యపుస్తకాల్లోని విభాగాలలో మహిళలను భాగస్వామ్యాన్ని ఇతివృత్తాలుగా చేసి చర్చలు అవకాశం కల్పించారు. సాంఘికశాస్త్రాల ఒక ముఖ్యమైన అంశం ఏమనగా అభ్యసన ప్రక్రియలలో స్థానిక అంశాలను మిళితం చేయడం. ఇందుకు సంబంధించిన కృత్యాలను నిర్వహించడం. వినూతన్నమైన బోధనా వ్యూహాలు, అవసరమైన బోధనావ్యూహాలు పాఠ్యపుస్తకాలలోని అంశాలతో సంబంధాన్ని కల్గిస్తాయి. వారి అనుభవాలు పంచుకునేందుకు మరియు సంఘర్షణను నిర్మాణాత్మకంగా ప్రశ్నించగల పరిస్థితిని గుర్తించడానికి విద్యార్థులకు వీలు కల్పిస్తాయి. ప్రత్యేకించి అట్టడుగు వర్గాల నుండి బాలికలు మరియు అభ్యాసకులు నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలు చర్చించడానికి మూస పద్ధతులను ప్రశ్నించడానికి మరియు సమాచారం ఎంపిక చేసుకోవడానికి తరగతి గదులు ప్రజాస్వామ్య ప్రదేశాలుగా ఉండాలి.

సంస్థలు వాటి కార్యకలాపాలను, భావజాలాన్ని పరిశీలించడం, ప్రశ్నించడం, నేర్చుకోవడం అనేది సాంఘికశాస్త్రాలను అధ్యయనం చేయడంలో ముఖ్యమైన అంశం. విద్యార్థులు వారి సొంత అనుభవాలను నేర్చుకోవడానికి వీలు కల్పించుట ద్వారా విశ్లేషణాత్మక మరియు సృజనాత్మక మనస్తత్వానికి పునాదులు వేయవచ్చు. అందువల్ల విద్యార్థులు చదువుతున్న సంస్థలు ఆలోచనలు, వాటి కార్యకలాపాలు మరియు గతంలో వాటి అనుసంధానలను ఉద్దేశ్యపూర్వకంగా ప్రశ్నించడం ప్రారంభించే విధంగా ఇతివృత్తాల చర్చకు మార్గదర్శకత్వం నిర్వహించటం ఉపాధ్యాయుడికి చాలా ముఖ్యమైనది. చారిత్రక కాలం నుండి భారతీయ సమాజంలో కులం, తరగతి మరియు లింగ ప్రాతిపదికన వివక్ష ఎలా ప్రభావం చూపిస్తున్నాయో మనకు తెలిసిందే. మహిళలు అలాంటి నిబంధనల ప్రాబల్యాన్ని ప్రశ్నించకుండా దూరంగా ఉండలేరు.



బేగమ్ రింకేమా సఖావత్ హుస్సేన్ ప్రముఖ విద్యావేత్త మరియు సాహిత్యవేత్త. పాట్నా మరియు కలకత్తాలో ముస్లిం బాలికల కోసం పాఠశాలలను ప్రారంభించారు. ఆమె సంప్రదాయక ఆలోచనలను నిర్భయంగా విమర్శించేది. ప్రతి మతం పెద్దలు మహిళలకు అతి తక్కువ / హీనమైన స్థానాన్ని ఇస్తున్నారని వాదించేవారు / విమర్శించేవారు. ఆమె

1905 లో "సుల్తానా డ్రీమ్" (సుల్తాన కల) అనే పేరుతో ఒక గొప్ప కథ రాసింది. దీనినే సుల్తానా లేడీల్యాండ్ అని పిలుస్తారు. లేడీ ల్యాండ్ మహిళలలో మేఘాల నుండి వర్షాన్ని నియంత్రించడం మరియు ఆవిష్కరణలను సృష్టించే స్వేచ్ఛ ఉన్న ప్రదేశాన్ని పరిశీలించడానికి మార్గదర్శకత్వం చేశారు.



లక్ష్మి లక్రా ఉత్తర రైల్వేలోని మొదటి మహిళా ఇంజన్ డ్రైవర్. ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన లక్ష్మి కష్టపడి చదువుకుంది. తరువాత ఎలక్ట్రానిక్స్‌లో డిప్లొమా చేసింది. తదుపరి రైల్వే బోర్డు పరీక్షరాసి, మొదటి విడతలోనే ఉత్తీర్ణత సాధించింది. 'నేను సవాళ్ళను ప్రేమిస్తున్నాను'. ఇది అమ్మాయిల కోసం కాదని, ఎవరో చెప్పిన దాన్ని అధిగమించి నేను ముందుకు వెళతాను అని ఆమె పట్టుదలతో చెప్పింది.

(సామాజిక మరియు రాజకీయ జీవితం 7వ తరగతి)

## కృత్యం

1. బోర్డు పై రాసి విద్యార్థులను చదవమని చెప్పాలి.
    - బాల్య వివాహాలు
    - కుటుంబ / వారసత్వ ఆస్తి హక్కు కుమారులది
    - పురుషులు కుటుంబ సంరక్షకులు
    - అంటరానితనం
    - వరకట్నం
    - కుమార్తెల కంటే కుమారులకు ప్రాధాన్యత
    - బహిష్టు సమయం (ఋతుస్రావం) నిషేధాలు
    - బాలికల శారీరక చైతన్యం, పరిమితులు
    - వితంతువును దూరంగా ఉంచుట
    - బాలికలు కుటుంబంలో శాశ్వత సభ్యులు కాదు
2. పై వాటిలో ఏదైనా అంశాన్ని ఎంచుకొని సంబంధిత గడిలో ఉంచమని విద్యార్థులను అడగండి.

| | | |
|---|---|---|
| ఆచరణలు / సంప్రదాయాలు నిబంధనలు ప్రబలంగా ఉన్నాయి | ఆచరణలు/సంప్రదాయాలు నియమాలను నేనే మార్పులను కోరుకుంటున్నాను | ఆచరణలు / సంప్రదాయాలు నియమాలు ప్రబలంగా లేవు |

ఉపాధ్యాయులలో కనిపించే ప్రబలమైన మార్పు, వారి సాంఘిక, సాంస్కృతి పద్ధతులు, సంప్రదాయాలు జీవన వాస్తవికతలలో వారు ఎదుర్కొంటున్న నిబంధనలకు సంబంధించి విద్యార్థుల్లో అవగాహన స్థాయిని తెలుసుకోవడానికి ఈ కృత్యం సహాయపడుతుంది. కొన్ని సంస్థలు / ఆలోచనలు మరియు అభ్యాసాలు మార్పు ఎందుకు అవసరం అనే దానిపై బాలురు మరియు బాలికలు ఇద్దరి మధ్య చర్చ జరిగే అవకాశం ఉంది.

## ఆర్థిక ప్రక్రియల్లో మహిళల / స్త్రీల భాగస్వామ్యం

**NCERT History Textbook, our pasts III,**
**Chapter-4, Tribals DIKUS and Vision of Golden age.**

ఆర్థిక కార్యకలాపాలలో గిరిజన మహిళల పాత్ర – అభ్యాసకుల పరిస్థితులతో అభ్యసన సన్నివేశాలను సమీకృతం చేయడం

“ట్రైబల్స్, డైకూస్ అండ్ విజన్ ఆఫ్ ఎ గోల్డెన్ ఏజ్” అనే పాఠ్యాంశం గిరిజన స్త్రీల ఆర్థిక కార్యకలాపాల పై దృష్టిపెడుతుంది. మరియు వలస పాలన వల్ల వారి జీవితాలు ఎలా ప్రభావితమయ్యాయి అనే అంశం కూడా ఇందులో ఉంది. పాఠ్యాంశంలో రచయిత వాడిన దృశ్య పరికరాలు, చిత్రాలతో పాటు కథనం జీవనాధార కార్యకలాపాలలో గిరిజన మహిళల యొక్క ముఖ్యమైన పాత్రను స్పష్టంగా సూచిస్తుంది. వందల సంవత్సరాల క్రితం జరిగిన పరిణామాలు / సంఘటనలతో యువ అభ్యాసకులు కొన్ని సార్లు సంబంధం కలిగి ఉండటం చాల కష్టం. అందువల్ల గతాన్ని వర్తమానంతో అనుసంధానించడం చాలా ముఖ్యం.

ఆర్థిక కార్యకలాపాలతో మహిళల పాత్ర చారిత్రక కాలం నుండి నేటి వరకు మన పాఠ్యపుస్తకాల రచనలో / బోధనలో తరచుగా మరచిన / విస్మరించిన అంశం. పాఠ్యపుస్తకం కాకుండా ఇతర వనరులను ఉపయోగించడం ద్వారా వార్తాపత్రికలు, పత్రికలు ప్రసార మాధ్యమాలు, అంతర్జాలం మరియు ఇతర వనరుల ద్వారా సాధ్యమయ్యేలాగ చేయడం, ఇతి వృత్తాల బోధనా సమయంలో ఇటువంటి ఇతి వృత్తాలను ఏకీకృతం చేయడానికి ఉపాధ్యాయుని సహాయపడుతుంది.





*ఒడిసా డోంగ్రియా కందా గిరిజన తెగకు చెందిన మహిళ వివిధ ఆర్థిక కార్యకలాపాలలో పాల్గొనుట*



సేంద్రియ వ్యవసాయం గురించి చర్చిస్తున్న గిరిజన మహిళలు



బుధజారన్ గ్రామంలో
కళ్యాని మింజ్ కూరగాయల పొలం

ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి / అనంతపురం జిల్లాలో మహిళలు సురక్షితమైన పోషకాహారాన్ని ఉత్పత్తి చేయడానికి ఆహార భద్రత మరియు సేంద్రియ వ్యవసాయం ద్వారా మెరుగైన జీవనోపాధిని ఎంచుకున్నారు. జిల్లాలో వేలాది హెక్టార్ల వ్యవసాయ భూములలో కృత్రిమ కర్బన రహిత పదార్థాలతో తయారుచేసి ఎరువులు ఎప్పుడూ ఉపయోగించలేదు. మనం ఉపయోగించేదంతా సేంద్రియ ఎరువులే విత్తనాలు కూడ మా సొంత పొలాల్లో ఉత్పత్తి చేసే స్వదేశీ రకాలు అని ఆ గ్రామానికి చెందిన సోవ్లానాయక్ అనే రైతు తెలియజేశాడు. వారు వేప ఆకులు, మొలాసిస్, వెల్లుల్లి, ఆవుపేడ మరియు ఆవు మూత్రాన్ని ఉపయోగించి వివిధ సేంద్రియ ఎరువులు, సేంద్రియ పురుగు మందులను ఉపయోగిస్తామని చెప్పారు.

## ఆరుగురు విద్యార్థులతో కూడిన జట్టు కృత్యం

పోస్టర్ గ్యాలరీ – గిరిజన సంఘాల కృత్యాలు, ఆర్థిక కార్యకలాపాల్లో గిరిజన మహిళ పాత్ర. ఇది మనం అర్థం చేసుకోవడం ద్వారా వారి పాత్రలను అభివృద్ధి చేయవచ్చు. ఉపాధ్యాయుడు ఈ కింది దశల ద్వారా విద్యార్థులకు మార్గనిర్దేశం చేయవచ్చు.

## మొదటి దశ

ఆరుగురు విద్యార్థుల బృందాన్ని ఒక నిర్దిష్ట ప్రాంతంలో నివసించడానికి కేటాయించవచ్చు. ఉదాహరణకు పశ్చిమ ప్రాంతానికి భిల్లులు, ఈశాన్య ప్రాంతంలో ఖాసీలు, మధ్య భారతదేశపు గోండులు, ఉత్తర భారతదేశానికి చెందిన గాడిస్ తెగవారు.




## రెండవ దశ

విద్యార్థులు ఈ కింది వాటిని సేకరించారు.

ఎ) ఛాయా చిత్రాలు బి) దృష్టాంతాలు సి) పోస్టర్లు డి) కరపత్రాలు ఇ) వార్తా క్లిప్పింగులు ఈ) ఆర్థిక మరియు వ్యవసాయ కార్యకలాపాలు గురించి జానపద గేయాలు.

## మూడవ దశ

పోస్టర్‌ను తయారుచేయడం ఎ) గిరిజన సమూహం ఉనికిని (మ్యాప్) పటం ద్వారా గుర్తించడం బి) ఆ పోస్టర్ గిరిజన ఆర్థిక వ్యవస్థలో మహిళల ముఖ్యమైన పాత్రను తెలియజేయగలిగేలా దృశ్యాలను / చిత్రాలను కలిగి ఉండాలి. సి) గిరిజల సమాజాల ఆర్థిక కార్యకలాపాలలో కొనసాగింపు మరియు మార్పు.

## నాలుగవ దశ

చర్చ పూర్తయిన తరువాత తరగతిలో పోస్టర్లు ప్రదర్శించాలి. తదుపరి చర్చించాలి.

## చర్చించాల్సిన అంశాలు

- దేశంలోని గిరిజన సమూహాలలో మహిళలు చేసే కృత్యాలలో ఏమైనా సారూప్యతలు ఉన్నాయా?
- గిరిజన సమూహంలోని సభ్యులు నిర్వహిస్తున్న ఆర్థిక కార్యకలాపాలలో సమాన లక్షణాలు / సారూప్యతలు కన్పిస్తున్నాయా?
- గిరిజన సమూహంలోని సభ్యులు నిర్వహిస్తున్న ఆర్థిక కృత్యాలలో లింగ విభజన ఉందా?
- గిరిజన మహిళల భాగస్వామ్యం ఎలా ఉంది? ఆర్థిక కృత్యాలలో అభివృద్ధిని ఎలా ప్రభావితం చేసింది.

## గణిత బోధన ద్వారా లింగ భావనను సమీకృతం చేయడం

ప్రతి ఒక్కరు గణితాన్ని వినియోగిస్తారు. కానీ చాలామంది విద్యార్థులకు, ముఖ్యంగా బాలికలకు ఇప్పటికీ గణితజ్ఞానం అందుబాటులో లేదు. గణితానికి సంబంధించిన అంశాలను చర్చించునపుడు పురుషులను గురించి తక్కువగా ఆలోచించాలి. గణితం అమ్మాయిల కోసం కాదనే ఒక అపోహ నెలకొని ఉంది. గణిత బోధనలో లింగ వివక్షతకు మరియు మూసపోత విధానాలకు అవకాశం లేదు. ఈ విషయాన్ని మన విద్యాప్రణాళిక ద్వారా మరియు ఉపాధ్యాయుల బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా తెలియజేయాలి. అమలు చేయాలి. రోజువారీ ఇంటి పనుల లెక్కలను గణితం ద్వారా (ముఖ్యంగా మనో గణితం) సమర్థవంతంగా చేయగలరని, ఇందుకోసం కుటుంబ సభ్యులు బాధ్యతలను పంచడం బాధ్యతగా భావించాలనే విషయాన్ని అర్థం చేయించాలి. ప్రతి పనిలో వినియోగించే శ్రమ, శక్తి పనులను లెక్కించేటప్పుడు అన్ని రంగాలలో శ్రమను గౌరవించేలా చూడాలి. ప్రతి ఉద్యోగం, నిర్వాహకులు, వ్యాపారులు, వ్యవస్థాపకులు, పైలెట్లు, శాస్త్రవేత్తలు గణిత శాస్త్రజ్ఞులు వంటి అన్నింటిలో మహిళలు / బాలికలు భాగస్వామ్యాన్ని పెంచాలి. కుటుంబ ఆస్తిలో పురుషులకు, స్త్రీలకు సమాన హక్కు ఉందనే విషయాన్ని గణితంలోని ఉదాహరణలు / దృష్టాంతాల ద్వారా చూపాలి.

## కృత్యం-1

2011 జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్ర మరియు భారతదేశ జనాభాలో సంబంధించిన సమాచారాన్ని

అందించండి. భారతదేశంలో స్త్రీ జనాభా పురుష జనాభా కంటే ఎందుకు తక్కువగా ఉందో విశ్లేషించడం, క్షీణిస్తున్న లింగ నిష్పత్తి సమస్య గురించి అవగాహన కల్పించడం ఈ కృత్యం యొక్క ఉద్దేశ్యం.

## కృత్యం-2

మహిళలకు తక్కువ వేతనాలు ఇవ్వడం గురించి ప్రసార మాధ్యమాలలో వచ్చే వార్తల ఆధారంగా పిల్లలను గణిత సమస్యల ఆధారంగా చర్చించడానికి ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి. ప్రాథమిక స్థాయిలో ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకంలో మహిళలను / స్త్రీలను పారిశ్రామిక వేత్తలుగా, రైతులుగా, ఆస్తుల యాజమానులుగా ఉత్పాదక, నిర్ణయాత్మక పాత్రలలో మహిళలను చిత్రించారు. మగవారు వంట చేయడం, ఇల్లు శుభ్రం చేయడం లాంటి పనులు చేస్తున్నట్లు చిత్రించాలి. మహిళలు తమ హక్కుల కోసం పోరాడుతున్నట్లు, పురుషాధిక్యతను సవాలు చేస్తున్నట్లు స్త్రీలు, పురుషులు ఇద్దరూ సమానమనే భావన నెలకొనే విధంగా పాఠ్యాంశాలు రూపొందించారు.

## విజ్ఞానశాస్త్ర బోధనతో లింగభావనను సమీకృతం చేయడం

చారిత్రక కాలం నుండి (సైన్స్ మరియు టెక్నాలజీకి) శాస్త్ర సాంకేతిక రంగాలలో పాల్గొనటం నుంచి మహిళలు మినహాయించబడ్డారు. మహిళలు వంటింటి పనులకు పిల్లల పెంపకానికి, ఇంటి పనులలో పాల్గొంటున్నట్లు మనకు చరిత్ర ద్వారా తెలుస్తోంది. సాంకేతికంగా చారిత్రకంగా వారి భాగస్వామ్యం ఉన్నప్పటికీ చరిత్ర ప్రత్యేకంగా గుర్తించలేదు. సాంకేతిక పరిజ్ఞానం గతంలో ఉన్నప్పటికీ స్త్రీలు చేసేది కాదని చేయలేరని భావించారు. దానివల్ల బాలికలు, మహిళలు సాంకేతిక రంగాలలో ప్రవేశించడానికి వెనుకాడుతున్నారు.

సైన్సు హేతుబద్ధమైన ఆలోచనను ప్రేరేపిస్తుంది. వర్గం, కులం, లింగం మరియు మతం అధికారంగా తలెత్తుతున్నా వివక్షతలను తగ్గించడానికి సహాయపడుతుంది. భౌతిక గుణాలు, వ్యత్యాసాలు, అసమానతలు అధిపత్యాన్ని ప్రతిబింబించవని సైన్స్ ద్వారా విద్యార్థులకు నేర్పించవచ్చు. బాలురు, బాలికలు, లింగమార్పిడి / తృతీయలింగ (Transgender) వ్యక్తుల మధ్య ఎటువంటి వివక్ష చూపకూడదు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో మహిళ పాత్ర మరియు వారి జీవితం ప్రభావాన్ని వెలుగులోకి తేవాలి.

## కృత్యం

శాస్త్ర (సైన్స్) సాంకేతిక (టెక్నాలజీ) రంగాలలో మీ ప్రాంత / రాష్ట్ర మహిళలు సాధించిన విజయగాథలు చర్చించండి. వారు ఆయా రంగాలలో విజయాలు సాధించి ఉంటే దానిని అందరితో పంచుకోమని చెప్పండి.

- వివిధ రంగాలలో మహిళలు / స్త్రీలు ఎదుర్కొనే అనుభవించే వివక్షలను వివరించండి.
- ఎన్‌సిఇఆర్‌టి పరిసరాల విజ్ఞానం పాఠ్యపుస్తకాలలో అల్వార్‌కు చెందిన డార్కిమాయ్ 5వ తరగతి పాఠ్యపుస్తకంలో డార్కిమాయ్ తన గ్రామంలో ఏర్పడిన నీటి సమస్యను పరిష్కరించండి. తరుణ్ భారత్ సంఘ్ అనే సంస్థ సహాయంతో సరస్సును నిర్మించింది.

అడవుల పరిరక్షకురాలు సూర్యమణి జీవన ప్రయాణం ... సూర్యమణి జార్ఖండ్ రాష్ట్రంలోని గిరిజన సమాజానికి చెందిన మహిళ. తన రాష్ట్రంలోని అడవులను సంరక్షించడంలో సూర్యమణి చాల కృషి చేసింది.

**గమనిక :** (అటవీ సంరక్షణలో సూర్యమణి చేసిన కృషిని మరింతగా వివరించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించిన మహిళల విజయగాథల గురించి శిక్షణార్థులకు అవగాహన కల్పించాలి).

## ముగింపు



పాఠ్యపుస్తకాలు, బోధనా విధానాల ద్వారా లింగ భావనకు సంబంధించిన అంశాలను శిక్షణార్థులు అర్థం చేసుకోవడానికి ఈ కరదీపిక ఉపయోగకరంగా ఉంటుంది. పాఠ్యాంశాల బోధనలోని లింగ పక్షపాతం అంశాలను గుర్తించడానికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఈ మాడ్యూల్ సహకరిస్తుంది. పురుష మరియు స్త్రీ పాత్రలకు పక్షపాత వైఖరి చూపకుండా స్నేహం చేయగలుగుతారు. పక్షపాత వైఖరితో వినియోగించే భాషా ప్రయోగాలు గుర్తించాలి. పాఠ్యాంశం, పాఠ్యేతర అంశాలలో మహిళలను చిత్రించిన తీరును పరిశీలించాలి. లింగ సున్నితత్వ భావన ఉపాధ్యాయులలోను, వారి బోధనా విధానాలలోను, అభ్యసన ప్రక్రియలలోను మిళితం కావాలి / ఏకీకృతం కావాలి. మాడ్యూల్ లింగ సున్నితమైన దృష్టి / దార్శనికతను సూచిస్తుంది. ఇది వారి కుటుంబాలు, సంఘాలు మరియు దేశంలో స్త్రీ పురుష పాత్రలకు గౌరవాన్ని ఇవ్వడంలో ప్రోత్సహించడంలో సహాయపడుతుంది.

## మూల్యాంకనం

లింగ సమస్య గురించి మీకు సంపూర్ణ సమగ్ర అవగాహన కలిగింది కదా! అయితే తరగతి గదిలో తలెత్తే ఈ సమస్యలను గురించి మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వివరించండి.

1. బాలురు మరియు బాలికలు సమానంగా పాల్గొనడాన్ని ప్రోత్సహించే ఏ విధమైన బోధనా విధానాలను మీరు వినియోగిస్తారు?
2. మీరు ఉపయోగించే పాఠ్య పుస్తకాలలో లింగ సంబంధిత ప్రతిస్పందనలు ఎలా ఉన్నాయి?
3. భాషా వినియోగంలో / వాడకంలో లింగ పక్షపాతం మూస పద్ధతులను మీరు గుర్తించారా?
4. బాలురు బాలికలకు సైన్స్ అభ్యసనాన్ని ప్రోత్సహించడానికి మీరు ఏ కృత్యాలు సూచిస్తారు?
5. మహిళల / స్త్రీల జీవితాలు మరియు అనుభవాల వాస్తవికతను ప్రతిబింబించే గణిత సమస్యలు మరియు అభ్యాసాలను గుర్తించండి, భాగస్వామ్యాన్ని గుర్తించండి.

**References :**


- 2018, Environmental Studies (class III - V) looking around.
- 2018, Maths - Magic (classes III- V).
- 2018, Mary - Gold (class III - V).
- 2018, ITPD Packaged and Social Sciences (secondary level).
- 2018, Our Pass III History text book (class VIV).
- 2018, Social and Political life -II textbook class VII.